6,000 ఫిర్యాదులు.. 1,131 ఎఫ్ఐఆర్‌లు

- నేరాల నియంత్రణలో ఎస్సార్‌నగర్ క్రైం పోలీసుల దూకుడు
- ఫిర్యాదులు అందిన గంటల వ్యవధిలో కేసుల ఛేదన
- తగ్గుముఖం పట్టిన నేరాల సంఖ్య

అమీర్‌పేట, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఎస్సార్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు క్రైం పోలీసులు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. అందుబాటులో ఉన్న సాంకేతికతను ఉపయోగిస్తూ నేరం జరిగిన గంటల వ్యవధిలోనే దర్యాప్తు ముమ్మరం చేసి నేరాలు చేయడంలో ఆరితేరిన అంతర్ రాష్ట్ర ముఠా సభ్యులను సైతం పట్టుకుంటూ చోరీకి గురైన సొత్తును రికవరీ చేయడంలో పట్టుబిగించారు. 2023 జనవరి నుంచి డిసెంబర్ 30 వరకు ఎస్సార్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మొత్తం 1,131 నేరాలు నమోదు కాగా.. ఇందులో రూ.కోటి 32 లక్షల సొత్తు చోరీకి గురైంది. ఇందులో రూ.36.6 లక్షల సొత్తును రికవరీ చేశారు. ప్రణాళిక ప్రకారం దర్యాప్తు చేపడుతున్న ఇక్కడి క్రైం పోలీసులు ఇప్పటికే 934 కేసులను ఛేదించారు. 30శాతం రికవరీ సాధించారు. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం సొత్తు రికవరీ శాతం తగ్గింది. వరుస చైన్ స్నాచింగ్‌లతో ఇక్కడి పోలీసులకు ముచ్చెమటలు పట్టించిన స్నాచర్ల ఆగడాలపై దృష్టి సారించిన పోలీసులు వీరిని అదుపు చేసినప్పటికీ గత సంవత్సరం 6 స్నాచింగ్‌లు జరుగగా, ఈ సంవత్సరం 11 జరిగాయి. ఇందులో ఆరింటిని రికవరీ చేశారు. 2017-18 సంవత్సరంలో వందకు పైగా స్నాచింగ్‌లు జరిగే ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ సంవత్సరం కేవలం 11 చైన్ స్నాచింగ్‌లు మాత్రమే జరిగాయి. ఇళ్ల తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడుతున్న సంఘటనలు 9 నమోదు కాగా.. ఇందులో 8 కేసులను ఛేదించి వస్తువులను రికవరీ చేశారు. పార్క్ చేసిన వాహనాలను డూప్లికేట్ తాళాలతో అపహరించుకుపోయిన ఘటనలో ద్విచక్రవాహనాలు 81 కాగా, ఇందులో 62 కేసులను ఛేదించి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. 54 సెల్ ఫోన్‌లు చోరీకి గురి కాగా, 45 స్వాధీనం చేసుకున్నారు. ఒక జేబు దొంగతనం కేసు నమోదు కాగా, ఈ కేసును ఛేదించి చోరీకి గురైన సొత్తును బాధితునికి అందజేశారు.



నేపాల్‌కు చెందిన సెల్‌ఫోన్ చోరీల నిందితులతో ఎస్ఆర్‌నగర్ పోలీసులు (ఫైల్)

ప్రత్యేక దృష్టి సారించడంతో.

శాంతిభద్రతల పరిరక్షణపై ఎస్ఆర్‌నగర్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించడంతో 2022-23తో పోలిస్తే 2024 డిసెంబర్ 30 నాటికి నేరాల సంఖ్య చాలా వరకు తగ్గుముఖం పట్టింది. ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా పోలీసులంటే ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు వారితో మమేకం కావడం, రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపడం, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా, రాత్రి వేళ పెట్రోలింగ్ పెంచడం, ముమ్మర తనిఖీలు, పండుగలు, పర్వదినాల్లో అల్లర్లు జరగకుండా ఆయా ప్రాంతాల్లో పీస్ కమిటీ సభ్యులచే సమావేశాలు నిర్వహించడం.. కాలనీ, బస్తీ కమిటీలను సమావేశ పరిచి ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించడం వంటి చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి. సంచలన సంఘటనలకు కేంద్ర బిందువుగా నిలిచే ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ నేరాలను నియంత్రించడంలో గణనీయమైన పురోగతిని సాధించిందనడానికి ఈ గణాంకాలను పరిశీలిస్తే సరిపోతుందని పలువురు పేర్కొంటున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి డిసెంబర్ 30 వరకు 6వేల ఫిర్యాదులు రాగా 1,131 ఎఫ్ఐఆర్‌లను నమోదు చేశారు. 336 సాధారణ దొంగతనాలు, 114 రోడ్డు ప్రమాదాలు, 10 రేప్ కేసులు మినయిస్తే నేరాల సంఖ్య అదుపులోనే ఉంది. గత సంవత్సరం ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 3 హత్యలు జరగగా, ఈ సంవత్సరం 2 హత్యలు జరిగాయి. ఈ ఏడాది అక్టోబర్ 2న రాత్రి కుమ్మరిబస్తీలో తాగిన మైకంలో సర్దార్ బల్వీర్‌సింగ్ అనే యువకున్ని పెదనాన్న కొడుకే కత్తితో పొడిచి చంపగా, అమీర్‌పేటలోని ఓ హాస్టల్‌లో ఉంటున్న కర్నూల్‌కు చెందిన వెంకటరమణ అనే ప్రైవేట్ ఉపాధ్యాయుడిని అదే రూమ్‌లో ఉండే ప్రకాశం జిల్లాకు చెందిన గణేష్ అనే యువకుడు కత్తితో గొంతుకోసి చంపేశాడు. 10 హత్యాయత్నాలు, 4 రాబరీ కేసులు నమోదయ్యాయి

నగరవాసులు అప్రమత్తంగా ఉండాలి

చైన్‌స్నాచర్ల బెడద నుంచి తప్పించుకునేందుకు నగలు కనిపించకుండా మహిళలు చీరను కప్పుకోవాలి. ఇళ్లకు తాళాలు వేసి సమీపంలో ఉండే షూలలో, బకెట్లలో తాళం చేతులు పెట్టరాదు. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులు వినూత్న రీతుల్లో దొంగతనాలకు తెగబడుతున్నారు. ముఖ్యంగా ఇళ్లలో పనిచేసే వారి పూర్తి వివరాలు సేకరించాకే పనిలో పెట్టుకోవాలి. రోజుల తరబడి ప్రయాణాలు చేసేవారు ఇంటి వివరాలను సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు తెలియజేయాలి. నేరం జరిగాక బాధపడేకన్నా ముందస్తు జాగ్రత్తగా ఉంటే నేరాలను నియంత్రించవచ్చు.

- శ్రీనాథ్‌రెడ్డి, ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్

వాటర్‌బోర్డు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- ఎండీ అశోక్‌రెడ్డికి కాంగర్ యూనియన్ నేతల వినతి

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): వాటర్‌బోర్డు కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కాంగర్ యూనియన్ నేతలు ఎండీ అశోక్‌రెడ్డికి విన్నవించారు. మంగళవారం జలమండలి కాంగర్ యూనియన్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్‌లోని వాటర్‌బోర్డు ప్రధాన కార్యాలయంలో ఎండీ అశోక్‌రెడ్డిని, ఈడీ మయాంక్ మిట్టల్‌ను కలిసి వినతిపత్రాలను అందజేశారు. వివిధ సర్కిళ్లలో పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లను వేగవంతం చేయాలని, కార్మికులకు ఉచిత హెల్త్ కార్డుల జారీకి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు మొగుళ్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలకు అనుమతి హర్షణీయం

బేగంపేట, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతిస్తూ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పి.సురేష్‌యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు తెలంగాణ భక్తుల మనోభావాలను గుర్తించి ప్రజాప్రతినిధుల లేఖలను అనుమతించడంతో ఇక్కడి భక్తులు శ్రీవారిని సులభంగా దర్శించుకునే అవకాశం ఉందన్నారు. సీఎం చంద్రబాబుకు, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకల్లో విద్యుత్ ఉద్యోగులు

ఎర్రగడ్డ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సౌదలోని కార్యాలయంలో ఉద్యోగులు మంగళవారం క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ పవర్ ఎంప్లాయీస్ యూనియన్ 1535 రాష్ట్ర నాయకులు సిర్ర ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో విద్యుత్ ఉద్యోగులందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ పవర్ ఎంపాయీస్ యూనియన్ 1535 ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, కేబీ సలీం, ప్రసన్న, వేణు, అనంతరెడ్డి పాల్గొన్నారు.

లెక్చరర్ల రెగ్యులరైజేషన్‌లో అక్రమాలు

- డిగ్రీ కళాశాలల లెక్చరర్స్ అసోసియేషన్ ఆరోపణ
- చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ కమిషనర్‌కు వినతి

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెండో దశలో చేపట్టిన డిగ్రీ కాలేజీ లెక్చరర్ల రెగ్యులరైజేషన్ ప్రక్రియలో భారీగా అక్రమాలు జరిగాయని డిగ్రీ కాలేజీ లెక్చరర్స్ అసోసియేషన్ ఆరోపించింది. ఈ మేరకు అసోషియేషన్ ప్రతినిధులు రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్‌ను సచివాలయంలో కలిసి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వినోద్ కుమార్ మాట్లాడుతూ.. గతేడాది అక్టోబర్ 12న రెగ్యులరైజ్ అయిన 61 మందిలో సుమారు 42 మంది దొడ్డిదారిలో రాధా గోవిందం ప్రైవేట్ యూనివర్సిటీ నుంచి పది రోజుల్లోనే పీహెచ్‌డీ పట్టాలు తెచ్చుకున్నారన్నారు. అక్రమ రెగ్యులరైజ్‌లో వివిధ శాఖల అధికారులు భారీగా లంచాలు తీసుకున్నారని ఆరోపించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు. అర్హత సాధించి పీహెచ్‌డీ చేసినవారికి రెగ్యులరైజ్ లేకపోగా, 3 నెలలుగా వేతనాలు అందడం లేదన్నారు.

వైద్యుడి ఇంట్లో బంగారు గాజులు మాయం

బంజారాహిల్స్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): వైద్యుడి ఇంట్లో బంగారు గాజులు చోరీకి గురయ్యాయి. బంజారాహిల్స్ రోడ్డు నంబరు 3లో నివసించే వైద్యుడు ధర్మరక్షక్ భార్య రోయా రజతి తన చేతికి ఉన్న ఆరు తులాల బంగారు గాజులను ఈ నెల 29న హ్యాండ్ బ్యాగులో వేసి కిచెన్‌లో పెట్టింది. షాపింగ్‌కు వెళ్లి తిరిగి వచ్చి చూడగా బ్యాగులో గాజులు కనిపించలేదు. పనిమనిషి మీద అనుమానం వ్యక్తం చేస్తూ ఆమె బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యోగ విరమణ


జీహెచ్ఎంసీలో మంగళవారం ఉద్యోగ విరమణ చేసిన ఇంజనీర్ ఇన్ చీఫ్ దేవానంద్‌తో పాటు పలు విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులను కమిషనర్ ఇలంబరిది సన్మానించారు.

- హైదరాబాద్‌సిటీ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి)

చంద్రన్న బీమా డబ్బులు వేస్తామంటూ రూ.85 వేలు టోకరా

యూసుఫ్‌గూడ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): చంద్రన్నబీమా డబ్బులు అకౌంట్‌లో వేస్తామని మాయమాటలు చెప్పిన సైబర్ నేరగాళ్లు మహిళ బ్యాంకుఖాతా నుంచి రూ. 85వేలు కాజేశారు. మధురానరగ్ పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వినుకొండ ప్రాంతానికి చెందిన బత్తుల లక్ష్మీప్రసన్న(24) ఎల్లారెడ్డిగూడలో ఓ హాస్టల్‌లో ఉంటూ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తోంది. 2024 డిసెంబరు 28వ తేదీ సాయంత్రం ఆమెకు గుర్తుతెలియని వ్యక్తి నుంచి ఫోన్ వచ్చింది. 'మీకు మూడు నెలల క్రితం కడుపునొప్పికి సంబంధించిన ఆపరేషన్ జరిగింది కదా.. దానికి చంద్రన్న బీమా కింద రూ.30వేలు మంజూరయ్యాయి. మీ ఫోన్ నంబరు చెప్పండి డబ్బులు పంపుతాం' అని మాయమాటలు చెప్పారు. ఆమె ఫోన్ నంబరు చెప్పిన తరువాత యూపీఐ ఐడీ వాట్సాప్‌లో పెట్టమని చెప్పారు. ఆ తరువాత ఆమెకు ఓ లింక్ పంపారు. లింక్‌ను ఓపెన్ చేసి వివరాలు ఎంటర్ చేయగా దశలవారీగా రూ. 85 వేలు ఆమె బ్యాంకు ఖాతా నుండి డెబిట్ అయ్యాయి. ఫోన్ చేసినా ఎవరూ స్పందించకపోవడంతో మోసపోయానని గ్రహించిన బాధితురాలు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరిస్తే సహించం

- తెలంగాణ పవర్ ఎంప్లాయీస్ జేఏసీ



అసోసియేషన్ ఆధ్వర్యంలో టీజీజెన్‌కో భవనం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఇంజనీర్లు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరిస్తే సహించేది లేదని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ రత్నాకర్‌రావు, కో-కన్వీనర్ బీసీ రెడ్డి అన్నారు. నేషనల్ కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ అండ్ ఇంజనీర్స్ పిలుపుతో మంగళవారం జేఏసీ ఆధ్వర్యంలో వెంగళ్‌రావునగర్ కాలనీలోని టీజీజెన్‌కో ఈఆర్పీ భవనం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కన్వీనర్ రత్నాకర్ రావు మాట్లాడుతూ.. పలు రాష్ట్రాల్లో విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరిస్తున్నారన్నారు. డిసెంబరులో లక్నోలో జరిగిన సమావేశంలో ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, చండీగఢ్ విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని దేశంలోని ఇంజనీర్లంతా వ్యతిరేకించారన్నారు. ఉత్తరప్రదేశ్ ఉద్యోగులపై ఎస్మా ప్రకటించినా గాంధేయ మార్గంలో నిరసనలు తెలుపుతున్నారని చెప్పారు. కో కన్వీనర్ బీసీ రెడ్డి మాట్లాడుతూ.. విద్యుత్ సంస్థలను ప్రైవేటు పరం చేయడాన్ని తాము అడ్డుకుంటామన్నారు. ఆయా రాష్ట్రాల విద్యుత్ ఇంజనీర్లకు మద్దతుగా ఈ ఆందోళన చేపట్టామన్నారు. దేశ వ్యాప్తంగా ఏ రాష్ట్రంలోనైనా విద్యుత్ సంస్థలను ప్రైవేట్‌పరం చేసేదిశగా అడుగులు పడినా వాటిని అడ్డుకునేందుకు విద్యుత్ ఉద్యోగులంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. జేఏసీ నాయకులు ఈశ్వర్‌గౌడ్, సదానందం, మనోరంజన్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సురేష్‌కుమార్, కిరణ్, బాగయ్య, సతీష్, వెంకటేష్, భాస్కర్ పాల్గొన్నారు.

రాజకీయ కుట్రతోనే బీఎస్పీ కార్యాలయంపై దాడి


సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్, పార్టీ నాయకులు

- రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్

ఖైరతాబాద్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బీఎస్పీ ఎదుగుదలను ఓర్వలేని కొందరి కుట్రలో భాగంగానే తమ పార్టీ కార్యాలయంపై దాడి చేశారని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ ఆరోపించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కో-ఆర్డినేటర్లతో కలిసి మాట్లాడిన అనంతరం తమ పార్టీ రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడిపై సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. తనకు ఎలాంటి స్వచ్ఛంద సంస్థ లేదని, రైతులతో తనకు ఎలాంటి సంబంధం లేకున్నా రుణాల పేరుతో మోసం చేసినట్టు ఆరోపిస్తూ కార్యాలయంపై దాడి చేశారని మండిపడ్డారు. దీని వెనుక రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో పాటు మనువాద పాలకుల కుట్ర ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చబోతోందని, ఈ విషయమై బహుజనుల్లో చైతన్యం తెచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను అణచివేసే కుట్రలో భాగంగానే వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దాడికి పాల్పడిన 40 మందిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, నిందితులను శిక్షించాలని కోరినట్టు తెలిపారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీరాం కృష్ణ, ప్రధాన కార్యదర్శులు ఎన్ రామచంద్రం, గొల్ల సతీష్, అంతటి నాగన్న, జక్కుల వెంకట్ పాల్గొన్నారు.

జార్ఖండ్ నుంచి యువకులను తీసుకొచ్చి చోరీలు

- ముగ్గురు యువకుల అరెస్ట్

ఖైరతాబాద్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): జార్ఖండ్ నుంచి యువకులను తీసుకొచ్చి నగరంలో సెల్‌ఫోన్‌లు చోరీ చేయిస్తున్న ముఠాలో ముగ్గురు యువకులను ఖైరతాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి సుమారు రూ. 30 లక్షల విలువగల 58 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో సైఫాబాద్ ఏసీపీ ఆర్. సంజయ్‌కుమార్, ఖైరతాబాద్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ వివరాలు వెల్లడించారు. చింతలబస్తీ రహదారిలో సోమవారం రాత్రి 10.30 గంటల సమయంలో మహేందర్ అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. ఫోన్ రావడంతో ప్రేంనగర్ కమాన్ వద్ద ఆగాడు. ముగ్గురు యువకులు అతడి వద్దకు వచ్చిన ఫోన్ ఇవ్వాలని, లేకపోతే చంపేస్తామని మహేదర్‌ను బెదిరించారు. ఫోన్ ఇవ్వగానే నిందితులు పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించారు. నిందితులు ఓ ఇంట్లోకి వెళ్లినట్లు గురించారు. ఆ ఇంటికి వెళ్లి దీపక్ కుమార్ (21), గోబింద్ కుమార్ (23), రాహుల్ నోనియా (27)ను అదుపులోకి తీసుకున్నారు. వీరందరూ జార్ఖండ్ రాష్ట్రం, సాహెబ్‌గంజ్ జిల్లా, తింపాహర్, బాబూపూర్‌కు చెందిన వారు. విచారించగా.. హైదరాబాద్‌లో సెల్‌ఫోన్లను చోరీ చేసి జార్ఖండ్‌లో విక్రయిస్తున్నట్లు అంగీకరించారు.

సూత్రధారి పింకూ మెహతా

సెల్‌ఫోన్ల చోరీలకు అసలు సూత్రధారి జార్ఖండ్‌కు చెందిన పింకూ మెహతా(30) అని పోలీసులు నిర్ధారించారు. ఇతడు జార్ఖండ్‌కు చెందిన పేద వర్గాల్లో డబ్బులు అవసరమున్న వారిని గుర్తించి ఉపాధి ఇప్పిస్తానని చెప్పి హైదరాబాద్ తీసుకొచ్చి ఖైరతాబాద్ ప్రేంనగర్‌లో ఓ ఇల్లు అద్దెకు తీసుకొని వారితో సెల్‌ఫోన్లు చోరీ చేయిస్తున్నట్లు తేలింది. పింకూ మెహతాతోపాటు మరో ఇద్దరు సాగర్ కుమార్ నానియా(25), కుషాల్ నానియా పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో దీపక్‌కుమార్‌పై పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో 9 కేసులు, మరో ఇద్దరిపై 13 సెల్‌ఫోన్ చోరీ కేసులున్నాయన్నారు. నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న 58 ఫోన్లలో 6 ఐఫోన్లు, 9 వన్ ప్లస్, 9 ఒప్పో, సామ్‌సంగ్ ఫోన్లు 9, రెడ్‌మీ 7, వివో 8, మోటరోలా 3, ఐకూ 2 ఫోన్లు ఉన్నాయని ఏసీపీ తెలిపారు. నిందితులను పట్టుకున్న పోలీస్ సిబ్బందిని సెంట్రల్ జోన్ డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ అభినందించారు.

ఆపరేషన్ సురక్ష

- రైలు ప్రయాణికుల భద్రతకు భరోసా
- 2024లో 617 మంది నేరస్థులను అరెస్టు చేసిన ఆర్పీఎఫ్


హైదరాబాద్ సిటీ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రక్షణ, రైల్వే ఆస్తుల పరిరక్షణలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్పీఫ్) ప్రశంసనీయమైన పనితీరును కనబరుస్తోంది. ఆపరేషన్ సురక్ష కార్యక్రమం కింద.. దక్షిణ మధ్య రైల్వే ప్రాంగణాల్లో 2024లో చోరీలకు పాల్పడిన 617మంది నేరగాళ్లను అదుపులోకి తీసుకున్న ఆర్పీఎఫ్.. వారి నుంచి రూ. 84లక్షల విలువైన రైల్వే ఆస్తులను స్వాధీనం చేసుకోవడం విశేషం. ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణ అనుభవాన్ని కల్పించడంలో భాగంగా ఫుట్ బోర్డులపై, మహిళల, దివ్యాంగుల కంపార్ట్‌మెంట్లలో అనధికారికంగా ప్రయాణం చేసిన, తోటి ప్రయాణికులకు అసౌకర్యం కలిగించిన ఆకతాయిలపై 68,786 కేసులను ఆర్పీఎఫ్ నమోదు చేసింది. వారి నుంచి రూ. 1.30 కోట్ల జరిమానా వసూలు చేసింది. ఆపరేషన్ యాత్రి సురక్ష కింద.. 460మంది నేరస్థులను అరెస్టు చేసిన ఆర్పీఎఫ్.. చోరీ అయిన రూ. 3.17కోట్ల విలువైన ప్రయాణికుల సొత్తును స్వాధీనం చేసుకుంది. ఆయా ఘటనలకు సంబంధించి నేరస్థులపై 500లకు పైగా కేసులను నమోదు చేసింది. వివిధ కారణాలతో తప్పిపోయిన 1,385 మంది పిల్లలను ఆపరేషన్ నాన్ హే ఫారెస్టే కింద ఆర్పీఎఫ్ రక్షించింది. అక్రమ రవాణాకు గురైన 476 మంది బాలురను, 15మంది బాలికలను కాపాడింది. ఆపరేషన్ నార్కోస్ ద్వారా రైళ్లలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడంలో భాగంగా 111 కేసులను మోదు చేసి 127 మంది గంజాయి స్మగ్లర్లను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ. 5 కోట్ల విలువైన 2,300 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకుంది. ప్రయాణికులు పోగొట్టుకున్న రూ. 6.94 కోట్ల విలువైన వస్తువులను ఆర్పీఎఫ్ సిబ్బంది సేకరించి బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ మాట్లాడుతూ.. 2024లో ఆర్పీఎఫ్ ప్రదర్శించిన అంకితభావానికి అభినందనలు తెలిపారు. ఆర్పీఎఫ్ ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ అరోమాసింగ్ ఠాకూర్ మాట్లాడుతూ.. రైల్వే ఆస్తులు, ప్రయాణికుల వస్తువులను దొంగిలించే నేరస్థులకు వ్యతిరేకంగా తమ విభాగం అలుపెరగని పోరాటం చేస్తోందన్నారు.


సికింద్రాబాద్‌లో విద్యుత్ కాంతులతో సెయింట్ థామస్ చర్చి


విద్యుత్ కాంతులతో నామాలగుండు కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం

సికింద్రాబాద్‌కు నూతన సంవత్సర శోభ

బౌద్ధనగర్/ రెజిమెంటర్‌బజార్, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నియోజకవర్గంలో నూతన సంవత్సర కళ సంతరించుకుంది. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పలు దుకాణాలు, ఆలయాలు, చర్చిలు విద్యుత్ కాంతులతో మెరిసిపోతున్నాయి. సికింద్రాబాద్‌లో పలు చర్చిలు, గురుద్వారా, రైల్వేస్టేషన్‌తో పాటు చిలకలగూడ, మైలార్‌గడ్డ, సీతాఫల్‌మండి, వారాసిగూడ, బౌద్ధనగర్ తదితర ప్రాంతాల్లో బేకరీలు, ఇతర దుకాణాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలకరించారు. వైన్స్‌షాపులు మందుబాబులతో కళకళలాడాయి.


విద్యుత్ కాంతులతో సికింద్రాబాద్‌లోని గురుద్వారా


నృత్య ప్రదర్శన చేస్తున్న కళాకారులు

శిల్పారామంలో ముగిసిన ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళా

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): శిల్పారామంలో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళా మంగళవారం ముగిసింది. ఈ క్రాఫ్ట్ మేళాలో పలు స్టాళ్లు కొనుగోలుదారులతో సందడిగా కన్పించాయి. మాదాపూర్ శిల్పారామంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కథక్, కూచిపూడి, నృత్య ప్రదర్శలు ప్రేక్షకులను అలరించాయి. ప్రముఖ నాట్య గురువు సంజయ్ జోషి శిష్య బృందం కృష్ణ థాట్, కృష్ణ వందన, వసంత్ రాస్, సూరదాస్ భజన, తరణ, తాల్ తీన్‌లాల్ మొదలైన అంశాలను సజయ్ జోసి, అనుష్క, ఆత్రయి, నేహా, ప్రేమ, ఆర్య, అదితి, మధుమితలు ప్రదర్శించారు. కూచిపూడి నాట్య గురువు బిందు అభినవ్ శిష్య బృందం మోదమున, జతిస్వరం, ఆనంద తాండవం, రామాయణ శబ్దం ప్రదర్శించారు.


నార్త్‌జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్‌తో సమావేశమైన ఎమ్మెల్యే శ్రీగణేశ్

డ్రగ్స్, గంజాయి వినియోగాన్ని అరికట్టాలి

● ఎమ్మెల్యే శ్రీగణేశ్

సికింద్రాబాద్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ ప్రాంతంలో డ్రగ్స్, గంజాయిను అరికట్టాలని ఎమ్మెల్యే శ్రీగణేశ్ నార్త్‌జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్‌ను కోరారు. మంగళవారం ఎమ్మెల్యే డీసీపీతో సమావేశమయ్యారు. కంటోన్మెంట్ ప్రాంతంలో కొన్నిచోట్ల అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కొంతమంది యువత గంజాయి బారిన పడుతున్నారని, ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డీసీపీ కి ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అలాగే నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



ర్యాలీలో డీబీఫ్ నాయకురాళ్లు

డ్రగ్స్ వాడకంపై ఉక్కుపాదం మోపాలి

చిలకలగూడ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మెట్టుగూడ డివిజన్ హమాల్‌బస్తీలో మంగళవారం దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో డ్రగ్స్ మత్తు పదార్థాలపై ర్యాలీ నిర్వహించారు. ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన మాట్లాడుతు యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు బానిసలుగా మారి బతుకులు కోల్పోయి, మహిళలు, పిల్లలు అనాథలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ వినియోగించే వారిపై కఠిన చర్యలు చేపట్టి ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో డీబీఫ్ మహిళా ప్రతినిధులు కవిత, మాసమ్మ, పరమేశ్వరీ, రమ్య, రమ తదితరులు పాల్గొన్నారు.


బస్తీ నాయకులతో కలిసి మందులను పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మారేడుపల్లి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): జనహిత సేవా ట్రస్ట్, శివశక్తి ఫౌండేషన్, కిమ్స్ ఫౌండేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మంగళవారం కంటోన్మెంట్ పరిధిలోని ఈస్ట్ మారేడుపల్లి గాంధీనగర్ కమ్యూనిటీహాలులో నిర్వహించిన వైద్య శిబిరంలో కిమ్స్ ఆసుపత్రి నుంచి ఆర్థోపెడిక్, జనరల్ ఫిజీషియన్, గైనకాలజీ, పీడియాట్రిక్, ఫిజియోథెరపీ వైద్యులు హాజరయ్యారు. సుమారు 150 మందికి వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. తెలంగాణ ఉద్యమకారుడు పెద్దాల నర్సింహ, గాంధీనగర్ బస్తీ ఉపాధ్యక్షుడు పెద్ద మల్లప్ప, జనహిత సేవా ట్రస్ట్ ప్రతనిధి వెంకట నారాయణ, మెడికల్ క్యాంప్ కోఆర్డినేటర్‌లు బి.నర్సింగరావు, విక్రమ్, ఫిజియోథెరపిస్ట్ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ సికింద్రాబాద్ ఉపాధ్యక్షుడిగా తుకారాంగేట్‌కు చెందిన ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్ వెంకటరాజం నియమితులయ్యారు. ఈ మేరకు సేవాదళ్ అధ్యక్షుడు జితేందర్ చేతుల మీదుగా



ఆయన నియమాక పత్రాన్ని అందుకున్నారు.

-అడ్డగుట్ట -ఆంధ్రజ్యోతి

తిరుమలలో తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలకు అనుమతి హర్షణీయం

బేగంపేట, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతిస్తూ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పి.సురేష్‌యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు తెలంగాణ భక్తుల మనోభావాలను గుర్తించి ప్రజాప్రతినిధుల లేఖలను అనుమతించడంతో ఇక్కడి భక్తులు శ్రీవారిని సులభంగా దర్శించుకునే అవకాశం ఉందన్నారు. సీఎం చంద్రబాబుకు, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయానికి విరాళం అందజేత

చిలకలగూడ. డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఉప్పల్ హనుమాన్ ఆలయ అభివృద్ధికి ర్యాల అడవయ్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ర్యాల రాజేందర్ యాదవ్ 20వేల రుపాయల నగదు అందజేశారు. మంగళవారం మెట్టుగూడలో నిర్వహించిన కార్యక్రమంలో రాజేందర్ మాట్లాడుతూ.. తన తండ్రి పేరిట ఏర్పాటు చేసిన ట్రస్ట్ ద్వారా సామాజిక కార్యక్రమాలతో పాటు ఆలయాల అభివృద్ధికి సహకారం అందజేస్తున్నట్లు తెలిపారు.

నాయకుల వెన్నుపోటుతోనే బీజేపీ ఓటమి

● పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు మల్లికార్జున్


సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు బానుక మల్లికార్జున్

సికింద్రాబాద్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కొందరు నాయకుల వెన్నుపోట్లు కారణంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలో బీజేపీ విజయం సాధించలేకపోతున్నదని, అటువంటి నాయకుల సమాచారం పార్టీపెద్దల వద్ద ఉందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు బానుక మల్లికార్జున్ అన్నారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షురాలు బానుక నర్మద, నాయకుడు బాణాల శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రెండుసార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రెండోస్థానంలో నిలిచారని, అయితే లోకసభ ఎన్నికల్లో మాత్రం తమ పార్టీకి 25 వేల ఓట్ల అధిక్యత వచ్చిందన్నారు. కొందరు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీని పణంగా పెట్టారని, అందుకే కంటోన్మెంట్‌లో విజయం సాధించలేకపోతున్నామని చెప్పారు. తాను, తన సతీమణి నర్మద, బీజేపీ నాయకుల కృషి ఫలితంగా అన్ని ఎన్నికల్లో ఆరవ వార్డులో బీజేపీకి అధిక్యత వస్తుందన్నారు. మూడు సంవత్సరాలుగా కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు జరగటం లేదని, ఒకే నాయకుడికి నామినేటెడ్ పదవి ఇస్తున్నారని చెప్పారు. మరో ఆరు నెలల వరకు ఎన్నికలకు అవకాశం లేదని, అందుకే ఈసారి కూడా నామినేటెడ్ పదవి నియామకం చేపట్టే యోచనలో పార్టీ నాయకత్వం ఉన్నట్లు తెలిపారు. ఈ పర్యాయం కొత్తనాయకుడికి అవకాశం ఇవ్వాలని పార్టీ భావిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అందుకే తాను, తన సతీమణి నర్మద నామినేటెడ్ పదవికి దరఖాస్తు చేసుకున్నామన్నారు.

డివిజన్ సమస్యలను పరిష్కరించాలి

● కార్పొరేటర్ సుచిత్ర

రాంగోపాల్‌పేట్, డిసెంబర్ 31 (ఆంధ్రజ్యోతి): రాంగోపాల్‌పేట్ డివిజన్ లో సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ సుచిత్ర డిమాండ్ చేశారు. మంగళవారం జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్‌కు, బేగం పేట డిప్యూటీ కమిషనర్ సమ్మయ్యలకు బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర సహ కోశాధికారి చీర శ్రీకాంత్‌తో కలిసి ఆమె వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చీర సుచిత్ర మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మళ్లీ తిరిగి పునరావృత్తం కాకుండా శాశ్వత పరిష్కార దిశగా పరిష్కరించాలని కోరినట్లు, డివిజన్‌లో పలు ప్రాంతాలలో గుంతలు పడిన రోడ్లు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో భారీగా పెరిగిన చెట్ల కొమ్మలు స్ట్రీట్ లైట్లకు అడ్డుగా వస్తున్నాయన్నారు. కొన్ని మారుమూల ప్రాంతాలలో వీధి లైట్లను ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు చెప్పారు. దీనికి సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్‌లు క్షేత్రస్థాయిలో సమస్యలపై అధ్యాయనం చేసి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు.



జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ సుచిత్ర

కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో 4.9 కిలోల గంజాయి పట్టివేత



గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులను అరెస్టు చేసిన రైల్వే పోలీసులు

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఒడిశాలో కొనుగోలు చేసిన గంజాయిని సికింద్రాబాద్ మీదుగా మహారాష్ట్రకు రైలులో సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్టు చేయగా మరొకరు పరారీలో ఉన్నారని సికింద్రాబాద్ రైల్వే డీఎస్పీ జావీద్ తెలిపారు. మంగళవారం సికింద్రాబాద్ జీఆర్‌పీ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జావీద్, రైల్వే పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్‌లు వివరాలను వెల్లడించారు. ఒడిశాలోని గాజపాటి జిల్లా ఘాసాపాడ గ్రామానికి చెందిన సర్బన్ నాయక్ (29) ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నిర్వహిస్తాడు. అదే గ్రామానికి చెందిన తఫాన్ బిషోయో (27)తో పాటు మానస్ ఒడిశాలో రూ.1.22 లక్షల విలువ చేసే 4.9 కిలోల గంజాయి కొనుగోలు చేశారు. అక్కడినుంచి కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో సరఫరా చేస్తుండగా మంళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో బెర్తు కింద ఉన్న లగేజీలను పరిశీలించగా అందులో గంజాయి సరుకు ఉందని తెలుసుకున్న పోలీసులు ముందుగా సర్బన్ నాయక్, తఫాన్ బిషోయోలను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులను గమనించిన మానస్ అక్కడి నుంచి పారిపోయాడు. గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరిస్తే సహించం

● తెలంగాణ పవర్ ఎంప్లాయీస్ జేఏసీ



అసోషియేషన్ ఆధ్వర్యంలో టీజీజెన్‌కో భవనం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఇంజనీర్లు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరిస్తే సహించేది లేదని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ రత్నాకర్‌రావు, కో-కన్వీనర్ బీసీ రెడ్డి అన్నారు. నేషనల్ కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ అండ్ ఇంజనీర్స్ పిలుపుతో మంగళవారం జేఏసీ ఆధ్వర్యంలో వెంగళ్‌రావునగర్ కాలనీలోని టీజీజెన్‌కో ఈఆర్‌పీ భవనం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కన్వీనర్ రత్నాకర్‌రావు మాట్లాడుతూ.. పలు రాష్ట్రాల్లో విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరిస్తున్నారన్నారు. డిసెంబరులో లక్నోలో జరిగిన సమావేశంలో ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, చండీగఢ్ విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని దేశంలోని ఇంజనీర్లంతా వ్యతిరేకించారన్నారు. ఉత్తరప్రదేశ్ ఉద్యోగులపై ఎస్మా ప్రకటించినా గాంధేయ మార్గంలో నిరసనలు తెలుపుతున్నారని చెప్పారు. కో కన్వీనర్ బీసీ రెడ్డి మాట్లాడుతూ.. విద్యుత్ సంస్థలను ప్రైవేటు పరం చేయడాన్ని తాము అడ్డుకుంటామన్నారు. ఆయా రాష్ట్రాల విద్యుత్ ఇంజనీర్లకు మద్దతుగా ఈ ఆందోళన చేపట్టామన్నారు. ఏ రాష్ట్రంలోనైనా విద్యుత్ సంస్థలను ప్రైవేట్‌పరం చేసేదిశగా అడుగులు పడినా వాటిని అడ్డుకునేందుకు విద్యుత్ ఉద్యోగులంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఆపరేషన్ సురక్ష

● రైలు ప్రయాణికుల భద్రతకు భరోసా

● 2024లో 617 మంది నేరస్థులను అరెస్టు చేసిన ఆర్పీఎఫ్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రక్షణ, రైల్వే ఆస్తుల పరిరక్షణలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్పీఫ్) ప్రశంసనీయమైన పనితీరను కనబరుస్తోంది. ఆపరేషన్ సురక్ష కార్యక్రమం కింద.. దక్షిణ మధ్య రైల్వే ప్రాంగణాల్లో 2024లో చోరీలకు పాల్పడిన 617మంది నేరగాళ్లను అదుపులోకి తీసుకున్న ఆర్పీఎఫ్.. వారి నుంచి రూ. 84లక్షల విలువైన రైల్వే ఆస్తులను స్వాధీనం చేసుకోవడం విశేషం. ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణ అనుభవాన్ని కల్పించడంలో భాగంగా ఫుట్‌బోర్డులపై, మహిళల, దివ్యాంగుల కంపార్ట్‌మెంట్లలో అనధికారికంగా ప్రయాణం చేసిన, తోటి ప్రయాణికులకు అసౌకర్యం కలిగించిన ఆకతాయిలపై 68,786 కేసులను ఆర్పీఎఫ్ నమోదు చేసింది. వారి నుంచి రూ. 1.30 కోట్ల జరిమానా వసూలు చేసింది. ఆపరేషన్ యాత్రి సురక్ష కింద.. 460మంది నేరస్థులను అరెస్టు చేసిన ఆర్పీఎఫ్.. చోరీ అయిన రూ. 3.17కోట్ల విలువైన ప్రయాణికుల సొత్తును స్వాధీనం చేసుకుంది. ఆయా ఘటనలకు సంబంధించి నేరస్థులపై 500లకు పైగా కేసులను నమోదు చేసింది. వివిధ కారణాలతో తప్పిపోయిన 1,385 మంది పిల్లలను ఆపరేషన్ నాన్ హే ఫారెస్టే కింద ఆర్పీఎఫ్ రక్షించింది. అక్రమ రవాణాకు గురైన 476 మంది బాలురను, 15మంది బాలికలను కాపాడింది. ఆపరేషన్ నార్కోస్ ద్వారా రైళ్లలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడంలో భాగంగా 111 కేసులను మోదు చేసి 127 మంది గంజాయి స్మగ్లర్లను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ. 5 కోట్ల విలువైన 2,300 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకుంది. ప్రయాణికులు పోగొట్టుకున్న రూ. 6.94 కోట్ల విలువైన వస్తువులను ఆర్పీఎఫ్ సిబ్బంది సేకరించి బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ మాట్లాడుతూ.. 2024లో ఆర్పీఎఫ్ ప్రదర్శించిన అంకితభావానికి అభినందనలు తెలిపారు. ఆర్పీఎఫ్ ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ అరోమాసింగ్ ఠాకూర్ మాట్లాడుతూ.. రైల్వే ఆస్తులు, ప్రయాణికుల వస్తువులను దొంగిలించే నేరస్థులకు వ్యతిరేకంగా తమ విభాగం అలుపెరగని పోరాటం చేస్తోందన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

క్యాలెండర్ ఆవిష్కరణ

మారేడుపల్లి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి ఇంట సుఖసంతోషాలు నింపాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆకాంక్షించారు. మారేడుపల్లిలోని తన కార్యాలయం వద్ద లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకుడు మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే తలసాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మరో కార్యక్రమంలో.. మంగళవారం వెస్ట్ మారేడుపల్లిలోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే తలసాని ఓ లబ్ధిదారుడికి మంజూరైన రూ.1.1 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు.

వాటర్‌బోర్డు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): వాటర్‌బోర్డు కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ యూనియన్ నేతలు ఎండీ అశోక్‌రెడ్డికి విన్నవించారు. మంగళవారం జలమండలి కాంగ్రెస్ యూనియన్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్‌లోని వాటర్‌బోర్డు ప్రధాన కార్యాలయంలో ఎండీ అశోక్‌రెడ్డిని, ఈడీ మయాంక్ మిట్టల్‌ను కలిసి వినతిపత్రాలను అందజేశారు. వివిధ సర్కిళ్లలో పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లను వేగవంతం చేయాలని, కార్మికులకు ఉచిత హెల్త్ కార్డుల జారీకి చర్యలు తీసుకోవాలని కోరారు.

రాజకీయ కుట్రతోనే బీఎస్పీ కార్యాలయంపై దాడి

● రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్

ఖైరతాబాద్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బీఎస్పీ ఎదుగుదలను ఓర్వలేని కొందరి కుట్రలో భాగంగానే తమ పార్టీ కార్యాలయంపై దాడి చేశారని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ ఆరోపించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కో-ఆర్డినేటర్లతో కలిసి మాట్లాడిన అనంతరం తమ పార్టీ రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడిపై సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. తనకు ఎలాంటి స్వచ్ఛంద సంస్థ లేదని, రైతులతో తనకు ఎలాంటి సంబంధం లేకున్నా రుణాల పేరుతో మోసం చేసినట్టు ఆరోపిస్తూ కార్యాలయంపై దాడి చేశారని మండిపడ్డారు. దీని వెనుక రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో పాటు మనువాద పాలకుల కుట్ర ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చబోతోందని, ఈ విషయమై బహుజనుల్లో చైతన్యం తెచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను అణచివేసే కుట్రలో భాగంగానే వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దాడికి పాల్పడిన 40 మందిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, నిందితులను శిక్షించాలని కోరినట్టు తెలిపారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీరాం కృష్ణ, ప్రధాన కార్యదర్శులు ఎస్ రామచంద్రం, గొల్ల సతీష్ వెంకట్ పాల్గొన్నారు.

రైల్వేలో 76 మంది ఉద్యోగ విరమణ

చిలకలగూడ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్‌లో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్న 76 మంది ఉద్యోగులు మంగళవారం పదవీ విరమణ చేశారు. హెడ్‌క్వార్టర్స్, సికింద్రాబాద్, హైదరాబాద్ డివిజన్లతో పాటు లాలాగూడ వర్క్‌షాపులో వీరు పనిచేశారు. పదవీ విరమణ చేసిన వారికి ఆత్మీయ వీడ్కోలు పలుకుతూ సికింద్రాబాద్‌లోని రైల్వే కార్యాలయాలు సందడిగా మారాయి. రిటైర్ అయిన వారికి బెనిఫిట్స్‌ను సంబంధిత అధికారులు వారికి అందజేశారు.